నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

మంగళవారం 3 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 3, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD
పేజీలు PAGES : 12




సోన్ : ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మించే స్థలాన్ని చదును చేసిన అధికారులు

- రూ.1,157 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రగతి నివేదన సభ
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- పర్యటన, సభను విజయవంతం చేయాలని పిలుపు



దిలావర్‌పూర్‌లోని డెలివరీ సిస్టర్న్ వద్ద ట్రయల్ రన్‌ను పరిశీలిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు

# ప్రగతి పండుగకు రామన్న

## రేపు నిర్మల్ జిల్లాలో పర్యటించనున్న మంత్రి కేటీఆర్

**బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్..** ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు కేటీఆర్ రేపు(బుధవారం) నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. నిర్మల్ పట్టణం, సోన్, దిలావార్‌పూర్ మండలాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నారు. ఇలా దాదాపు రూ.1,157 కోట్ల పనుల ప్రారంభోత్సవంలో స్థానిక మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిలతో కలిసి పాల్గొంటారు. ఈ మేరకు అల్లోల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభపై ప్రత్యేక దృష్టి సారించారు. నిర్మల్ నియోజకవర్గం నుండే కాకుండా ముథోల్, ఖానాపూర్‌ల నుంచి కూడా భారీ సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు తరలిరానుండగా.. ఏర్పాట్లు కూడా భారీ ఎత్తున చేస్తున్నారు. కేటీఆర్ పాల్గొనే బహిరంగసభను విజయవంతం చేయాలని అల్లోల పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

- నిర్మల్, అక్టోబర్ 2(నమస్తే తెలంగాణ)

### మంత్రి చేయనున్న ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు..

- నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో రూ.714 కోట్లతో చేపట్టిన ప్యాకేజీ-27(శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఎత్తిపోతల పథకం)ను ప్రారంభిస్తారు.
- జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా రూ.23.91 కోట్లతో చేపట్టిన ఇంటింటికీ నల్లా నీటి సరఫరాను ప్రారంభిస్తారు.
- పాత తహసీల్ కార్యాలయానికి చెందిన 2.30 ఎకరాల స్థలంలో రూ.10.15 కోట్లతో నిర్మించనున్న సమీకృత మార్కెట్‌కు శంకుస్థాపన.
- రూ.2 కోట్లతో నిర్మించే ధోబీఘాట్ పనులు, రూ.4 కోట్ల టీయూఎఫ్ఐడీసీ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు.
- మంచినీటి సరఫరాను మెరుగు పర్చేందుకు రూ.62.50 కోట్ల పనులకు శంకుస్థాపన.
- సోన్ మండలంలోని పాత పోచంపాడ్ గ్రామ శివారులో 40 ఎకరాల విస్తీర్ణంలో రూ.250 కోట్లతో నిర్మించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు.

..మధ్యపేజీలో



ఎనిమిది గ్రామాలను కలుపుతూ బైక్ ర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

- నాలుగు రోజుల్లో రూ. 100 కోట్ల పనులకు శ్రీకారం
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ సైన్యం
- ఎమ్మెల్యే కోనప్ప చేస్తున్న ప్రగతికి ఫిదా అవుతున్న యువత
- ఇటీవల మంత్రి ఐకే రెడ్డి పర్యటన సందర్భంగా 1000 మంది చేరిక

..మధ్యపేజీలో

# సిర్పూర్‌లో బీఆర్ఎస్ జోష్

## నియోజకవర్గంలో జోరుగా అభివృద్ధి

**సిర్పూర్ నియోజకవర్గంలో** బీఆర్‌ఎస్ జోష్ కనిపిస్తున్నది. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఓ వైపు వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శ్రేణులతో కలిసి ఊరూరా పర్యటిస్తూ సర్కారు చేపడుతున్న కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. అప్పటికప్పుడు సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఇక ఇక్కడ ప్రగతిని చూసి ఫిదా అవుతున్న యువకులు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పర్యటన సందర్భంగా సుమారు వెయ్యిమంది గులాబీ కండువాలు కప్పుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)

# గాంధీజీకి ఘన నివాళి

- మంచిర్యాల, ఆసిఫాబాద్‌లో మహాత్ముడి జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, కలెక్టర్లు సంతోష్, హేమంత్

..లోపలి పేజీల్లో



ఆసిఫాబాద్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

# సింగరేణిలో వేతనం ఆగదు..

- కోలిండియాతో సంబంధం లేదు
- చెల్లించేందుకే యాజమాన్యం అంగీకారం
- టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్

7లో..